ఆదర్శం.. శివాజీ జీవితం

జిల్లా వ్యాప్తంగా వైభవంగా ఛత్రపతి శివాజీ జయంతోత్సవాలు


చిన్నకోడూరులో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ


మిరుదొడ్డి(దుబ్బాక) శివాజీ విగ్రహానికి పూల మాలలువేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్: ఛత్రపతి శివాజీ జీవితం అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. పట్టణంలోని శివాజీ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హిందూవాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వయంగా బుల్లెట్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ధర్మరక్షణ ధ్యేయంగా శివాజీ చూపిన బాటలో యువత నడవాలని, దేశసంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు బాలేష్‌గౌడ్, శ్రీకాంత్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): యువత హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మండలంలోని ధర్మారంలో శివాజీ విగ్రహానికి ఆదివారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు, శివాజీ సేన నాయకులు బాగులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అక్బర్‌పేట–భూంపల్లి మండలంలోని మోతె గ్రామంలో సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): యువతతో శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. శివాజీ జయంతి సందర్భంగా జగదేవ్‌పూర్‌లో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. శివాజీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేషంగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మీ, వెంకట్రామిరెడ్డి, లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు నరేష్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ కవితరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, నాయకులు పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ మార్గం అనుసరణీయమని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. శివాజీ జయంతి సందర్భంగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నకోడూరులో నిర్వహించిన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ధైర్యానికి, ధీరత్వానికి, దేశభక్తికి మారుపేరు శివాజీ అని, యుద్ధరంగంలో నిలబడి తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప మహనీయుడని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కొండం వనిత, పీఏసీఎస్ చైర్మన్‌లు కనకరాజు, సదానందం, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో శివాజీ జయంతిని భజరంగ్ దళ్, విశ్వహిందు పరిషత్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుకునూరుపల్లిలో ర్యాలీ నిర్వహించారు. మండలంలోని దుద్దెడ శివారులో టోల్ ప్లాజా సమీపంలో ఏర్పాటు చేయనున్న శివాజీ విగ్రహ నిర్మాణానికి ఉమ్మడి మెదక్ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఆర్య సంక్షేమ సంఘం, దుద్దెడ బజరంగ్ దళ్ నాయకులతో కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. విగ్రహ ఏర్పాటుకు రూ.1,00,116లను విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఎంపీపీ సుగుణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌లు వాసరి లింగారావు, బడేకోలు లావణ్య, ఎంపీటీసీ బాలాజీ, ఆరె కుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బూర్గుల సురేందర్‌రావు, రాజేశ్వర్‌రావు, వెంకటరమణ, భజరంగ్‌దళ్ నాయకులు కాట రమేష్, బాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్: మండలంలోని పెద్దగుండవెల్లి గ్రామంలో బజరంగ్‌దళ్ నాయకుల ఆధ్వర్యంలో శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, లక్ష్మణ్, రాజు, రాకేష్, సురేష్, మహేశ్, చందు, రంజిత్, సంజీవరెడ్డి, పవన్, నరేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: శివాజీ జయంతి సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో బజరంగ్ దళ్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వెజ్‌అండ్‌నాన్‌వెజ్ మార్కెట్లో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


జగదేవ్‌పూర్‌లో మాట్లాడుతున్న మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి


కొండపాక(గజ్వేల్): ర్యాలీని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి


శివాజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, రాజనర్సు


దుబ్బాకలో బైక్‌ర్యాలీలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు


కొండపాక(గజ్వేల్): మంగోల్‌లో ర్యాలీ తీస్తున్న సర్పంచ్ కిరణ్‌కుమార్‌చారి


ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో శివాజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్


దుబ్బాకరూరల్: శివాజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న గ్రామస్తులు, నాయకులు

క్లుప్తంగా

ఘనంగా శివపార్వతుల కల్యాణం


కల్యాణం జరిపిస్తున్న పూజారులు

దుబ్బాక: రాయపోల్ మండల కేంద్రంలోని ఉమాపార్థీశ్వరాలయం, రామారం గ్రామంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రుద్రహోమం, మంత్ర పుష్పం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పుర వీధుల గుండా మహిళల కోలాటాలు, డప్పు చప్పుల మధ్య శివపార్వతుల విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వంజరి సరోజన, వైస్ ఎంపీపీ చెరుకు రాజిరెడ్డి, ఉప సర్పంచ్ సాగర్, భక్తులు పాల్గొన్నారు.

పేదలకు బీఆర్‌ఎస్ అండ


బాధితుడికి బియ్యం అందిస్తున్న ఎంపీపీ సాయిలు

మిరుదొడ్డి(దుబ్బాక): నిరుపేదలకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని ఎంపీపీ గజ్జెల సాయిలు అన్నారు. మండలంలోని చెప్యాలలో ఘటని మహేష్‌కు చెందిన గుడిసె శనివారం రాత్రి ప్రమాదవశాత్తు కాలిపోగా, ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. 50 కిలోల బియ్యం, రూ.3 వేలు ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని అన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు


పూజలు చేస్తున్న భక్తులు


చేర్యాల(సిద్దిపేట): మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆదివారం అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రాహ్మణోత్తములు స్వామి వారికి అభిషేకం, అన్నపూజ కార్యక్రమాలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

శివకల్యాణం.. పెద్ద పట్నం


పెద్ద పట్నం తిలకిస్తున్న భక్తులు

కొండపాక(గజ్వేల్): మండలంలోని మర్పడ్గ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం రాత్రి అర్ధరాత్రి 12 గంటల సమయంలో లింగోద్భవ కాలంలో శివపార్వతుల కల్యాణాన్ని క్షేత్రం నిర్వాహకులు చెప్పెల హరినాథ శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణోత్తముల మంత్రోచ్చరణలతో వైభవంగా నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం వరకు పెద్ద పట్నం నిర్వహించారు. ఒగ్గు కళాకారులు ఆటా పాటలు ఆకట్టుకున్నాయి. కల్యాణానికి భక్తులు భారీగా తరలివచ్చి, ఉపావాస జాగరణ చేసి, కట్నకానుకలు, ఒడిబియ్యం సమర్పించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది. సిర్సనగండ్ల మల్లీశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా జరిగింది. ఆదివారం ఉదయం గొల్లకుర్మలు ఆనవాయితీ ప్రకారం పెద్ద పట్నం వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడెపు లక్ష్మారెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ నందాల భాస్కర్ పాల్గొన్నారు.

శ్రవణ మహోత్సవం


పూజలు చేస్తున్న అర్చకులు

వర్గల్(గజ్వేల్): శ్రవణ నక్షత్ర మహోత్సవ వేడుకలతో వర్గల్ శ్రీవిద్యాసరస్వతి క్షేత్రం అలరారింది. ఆదివారం తెల్లవారుజామున ఆలయ వ్యవస్థాపకుడు చంద్రశేఖరశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరాలయంలో శ్రవణ నక్షత్ర మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విశేష పంచామృతాభిషేకం జరిపి వివిధ రకాల పూలమాలికలు, ఆభరణాలతో అలంకరించారు. వేదపండితులు, వేద విద్యార్థుల మంత్రోచ్చరణల మధ్య అర్చనలు, పూజలు చేశారు. భక్తులు కొండపైన సరస్వతి మాతను, ఉప ఆలయాల్లో దేవతామూర్తులను దర్శించుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అంబేడ్కర్ చరిత్రను తెలుసుకోవాలి


భూమిపూజ చేస్తున్న నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): నేటి యువత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చరిత్రను తెలుసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బస్వాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ మహనీయుల చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. పట్టణంలో త్వరలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మమత, ఆత్మ చైర్మన్ రంగారెడ్డి, ఎస్‌ఐ కృష్ణమూర్తి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు నరేష్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు లోలోకర్ రెడ్డి, రామస్వామి, దర్గయ్య, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

యాదాద్రికి చేరిన యాత్ర


యాత్ర ముగింపులో బీఆర్‌ఎస్ నాయకులు

మిరుదొడ్డి(దుబ్బాక): బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ దేశ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు చేపట్టిన సర్వజన సంకల్ప యాత్ర ఆదివారం యాదాద్రికి చేరుకుంది. అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని ఖాజీపూర్‌లో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పంజాల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు సీఎం కేసీఆర్ పుట్టిన రోజున యాత్రను ప్రారంభించారు. యాదాద్రి లక్ష్మీనర్సింహ స్వామి సన్నిధిలో యాత్రను ముగించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నిల్పిన కేసీఆర్‌తోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ బీఆర్‌ఎస్ అధినేతగా దేశ ప్రధాని కావాలన్న ఆకాంక్షతో పాదయాత్ర చేపట్టి, యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామికి పూజలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్‌రూరల్: గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. ఆదివారం భల్లునాయక్‌తండాలో నిర్వహించిన సంత్ సేవాలాల్ 284 జయంతి ఉత్సవాల్లో హాజరై మాట్లాడారు. గిరిజన భవన్ కోసం హుస్నాబాద్ డివిజన్‌లో ఎకరం స్థలం కేటాయించి, నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేయించామన్నారు. గిరిజన అభివృద్ధి కోసం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని, భూమి లేని గిరిజనులకు గిరిజన బంధు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారని అన్నారు. డివిజన్‌లో పెద్ద ఎత్తున సేవాలాల్ జయంతిని వారం రోజుల పాటు నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సేవాలాల్‌కు ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి బీజేపీ నాయకుడు రవీంద్రనాయక్, ఎంపీపీ లకావత్ మానస, అక్కన్నపేట జెడ్పీటీసీ భూక్య మంగ, మాజీ జెడ్పీటీసీ బీలునాయక్, సర్పంచ్ ఇస్లావత్ రజిత, భూక్య శ్రీనివాస్, రవి, మోహన్, డాక్టర్ ధర్మా, భిక్షపతి, ఉపసర్పంచ్ జవహర్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జునస్వామి కల్యాణం


శివాలయంలో పూజలు చేస్తున్న ఎస్‌ఐ

మర్కూక్(గజ్వేల్): మండలంలోని నర్సన్నపేట గ్రామంలో ఆదివారం యాదవసంఘం గ్రామ అధ్యక్షుడు నర్సింలు, కనకరాజు ఆధ్వర్యంలో మల్లికార్జునస్వామి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. ప్రతీ ఏడాది శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మల్లన్న గొల్లకేతమ్మ కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా, శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, ప్రసాద్, మల్లేశం, పర్వతాలు, లింగం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. శివరాత్రి సందర్భంగా మర్కూక్ శివాలయంలో ఆదివారం ఎస్‌ఐ హరీశ్ ప్రత్యేక పూజలు చేశారు. కనకయ్య, కరుణకర్‌రెడ్డి, భాస్కర్, బాపురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు

కొండపాక(గజ్వేల్): మండలంలోని రుద్రేశ్వర ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం కనుల పండువగా ముగిశాయి. ఈ సందర్భంగా వంద మట్టి కుండల్లో నీటిని నింపి ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు చేసి, శివలింగానికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ మాధురీ, ఆలయ కమిటీ చైర్మన్ అనంతుల శ్యాం మోహన్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం చిట్టి దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ యజ్ఞయాగాలు జరిగిన ప్రాంతాలు సుభిక్షంగా ఉంటాయని, సహస్ర ఘటాభిషేకంతో కొండపాక ప్రాంతం పునీతమైందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు మంచాల అనసూయ, ఆరుట్ల లక్ష్మి, ఉపసర్పంచ్ ఆరె భాస్కర్, ట్రస్టు ఉపాధ్యక్షుడు పేర్ల వీరేశం, కోశాధికారి రేణికింది బాలయ్య, మారుమాములు వెంకటరామశర్మ, శివ, గోవింద్, ప్రజలు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి దంపతులు

మోతెలో భక్త జన జాతర


జాతరలో భక్తుల సందడి

మిరుదొడ్డి(దుబ్బాక): మహా శివరాత్రి పురస్కరించుకుని అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతెలో స్వయంభూ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో దుకాణాలు కొనుగోళ్లతో కిటకిటలాడాయి. బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, మోతె సర్పంచ్ కాలేరు శ్రీనివాస్‌తో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

బాధ్యతల స్వీకరణ


సీఐ సత్యనారాయణరెడ్డి

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల నూతన సీఐగా సత్యనారాయణరెడ్డి శుక్రవారం రాత్రి బాధ్యతలు చేపట్టాడు. ఖమ్మం స్పెషల్ బ్రాంచిలో సీఐగా పనిచేసిన సత్యనారాయణరెడ్డి బదిలీపై చేర్యాలకు వచ్చారు.

పాదయాత్రను అడ్డుకోవడం సరికాదు


మాట్లాడుతున్న మల్లికార్జున్‌రెడ్డి

హుస్నాబాద్‌రూరల్: ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే వైఎస్సార్ షర్మిల పాదయాత్రను అడ్డుకోవడం సరికాదని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ నాయకుడు అయిలేని మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం పోతారం(ఎస్) గ్రామంలో విలేకర్లతో మాట్లాడారు. ప్రజల సమస్యలను తెలుసుకోనేందుకు ప్రజా ప్రస్థానం యాత్ర చేస్తుంటే బీఆర్‌ఎస్ నాయకులు అడుగడుగునా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో గట్టు సాయి, కంది శ్రీనివాస్ రెడ్డి, రాగుల రాము, అలేటి సంతోష్ ఉన్నారు.

భగీరథ పైప్‌లైన్ లీక్


బ్రిడ్జిపై నిలిచిన నీరు (ఇన్‌సెట్‌లో విరజిమ్ముతున్న నీరు)

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని కూడవెల్లి హైలెవల్ కొత్త బ్రిడ్జిపై మిషన్ భగీరథ పైప్‌లైన్ ఆదివారం సాయంత్రం లీకైంది. దీంతో భారీ ఎత్తున నీరు విరజిమ్మింది. సుమారు గంటపాటు నీరు వృథాగా పోవడంతో బ్రిడ్జిపై నీరుచేరింది. సిద్దిపేట రామాయంపేట రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచి పోయి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. విషయం తెలుసుకున్న అధికారులు నీటి సరఫరాను నిలిపివేశారు. భూంపల్లి పోలీసులు అక్కడకు చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

సీసీ వేశారు.. డివైడర్ మరిచారు




కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి అధికారుల పర్యవేక్షణ లోపం జతకావడంతో అభివృద్ధి పనులు అసంపూర్తిగా మారాయి. మండల కేంద్రంలో నూతనంగా వేసిన సీసీ రోడ్డుకు మధ్యలో డివైడర్లు నిర్మించక పోవడంతో ప్రమాదాలకు నెలవుగా మారింది. సుమారు రూ.2.90 కోట్ల నిధులతో మిరుదొడ్డిలోని బొమ్మరాజు చెరువు నుంచి పోలీస్ స్టేషన్ వరకు రెండు లైన్ల సీసీ రోడ్డు నిర్మించి యేడాది దాటింది. రోడ్డు మధ్యలో డివైడర్ల నిర్మాణం కోసం స్థలాన్ని వదిలిపెట్టిన కాంట్రాక్టర్ నెలల తరబడిగా పనులను ప్రారంభించకపోవడంతో ఈ రోడ్డున వెళ్లే వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. సీసీ నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేసిన కల్వర్టులకు సైడ్ వాల్స్ ఏర్పాటు చేయలేదు. యూనియన్ బ్యాంక్ వద్ద కల్వర్టుపై సైడ్ వాల్ లేకపోవంతో ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి డివైడర్లను నిర్మించాలని వాహన దారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

– మిరుదొడ్డి(దుబ్బాక):

గుంతలను పూడ్చరూ..

దుబ్బాక: దుబ్బాక – హబ్షీపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలు వాహనదారులకు ఇబ్బందికరంగా మారాయి. గుంతలు పూడ్చాలని ఎన్నిసార్లు కోరినా అధికారులు పట్టించుకోవడంలేదు. రాత్రి సమయంలో గుంతలు కనబడక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రాణ నష్టం జరుగక ముందే గుంతలను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.


దుబ్బాక-హబ్షీపూర్ రోడ్డుపై గుంతలు